http://www.agnidharanews.com

# అగ్నిధార

మంగళవారం 30 సెప్టెంబర్

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### 42 శాతం రిజర్వేషన్ వల్ల

## ఎవ్వరికి నష్టం రాదు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలి
- 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయి



హైదరాబాద్

42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకోవాలని ఆయన - మిగతా3లో



# మోగిన నగారా

### మూడు విడతల్లో పంచాయితీలు రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన
- మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు
- 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది.



3



### రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

- నేడే లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం.
- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమం అమలు



### ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం
- అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం
- ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు



### రాహుల్ ప్రాణాలకు ముప్పు

- అమిత్ షాకు కాంగ్రెస్ సంచలన లేఖ
- ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం
- ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుంది
- రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ప్రకటన చేశారు
- రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి
- బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయి
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాం





## టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది

- విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చింది
- రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి
- ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపణ
- ఉదయమే జనం వచ్చినా.. కావాలనే విజయ్ ఆలస్యంగా: కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్

### తెలంగాణ బతుకమ్మకు

## రెండు గిన్నిస్ రికార్డులు



- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది
- పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు
- ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం

హైదరాబాద్

తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం - మిగతా3లో




### 'కన్సల్టెంట్‌గా పనిచేశా.. రూ.241 కోట్లు సంపాదించా

- జన్ సురాజ్ నిధులపై ప్రశాంత్ కిషోర్
- పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయి
- పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించా
- 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా
- రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా'

### బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను

## భరతం పడతాం

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
- తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయి
- తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయి
- కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించాం

హైదరాబాద్

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం - మిగతా3లో



# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27, 2025 రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలోఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ.. తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటుచేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు.

**టీవీకే నాయకులపై కేసు నమోదు**

అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకుకదిలారని.. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

**కావాలనే విజయ్ ఆలస్యంగా వచ్చారు**
**కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్**

చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది" అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకే ఆ పరిశీలన అని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో కుట్రకోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలంటూ టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది.

**కరూర్ పై కమిటీ**

తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

**చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.. కరూర్ తొక్కిసలాట ఘటనలో 41కి చేరిన మృతుల సంఖ్య**

కరూర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. దాంతో ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరూర్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు సుగుణ శనివారం రాత్రి నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయింది. ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరగా.. వారిలో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నారు. ఆ 10 మంది చిన్నారుల్లో ఐదుగురు బాలురు కాగా.. మరో ఐదుగురు బాలికలు. మృతుల్లో 34 మంది కరూర్ జిల్లాకే చెందిన వారు కాగా.. ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందిన వారు ఇద్దరేసి ఉన్నారు. మరొకరు సాలెం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. ఓ 28 ఏళ్ల మహిళ, తన ఇద్దరు పదేళ్లలోపు కుమార్తెలు కూడా ఈ ఘటనలో మరణించారు. అక్టోబర్‌లో పెళ్లి కోసం నిశ్చితార్థం జరిగిన 24 ఏళ్ల యువకుడు, 24 ఏళ్ల యువతి కూడా ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి




**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా.. విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నిజమైన జాతీయవాదులు నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్




భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

## మళ్లీ 'మెలోడీ' మూమెంట్: జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట




**దిల్లీ:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. I Am Giorgia — My Roots, My Principles పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.

## 'రాహుల్ ప్రాణాలకు ముప్పు'



**న్యూఢిల్లీ:** ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హోంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హోంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## కన్సల్టెంట్‌గా పనిచేశా.. రూ.241 కోట్లు సంపాదించా




**పాట్నా:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.

## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే


అమెరికాలో లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాజీనామా చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ రాజీనామా కార్యక్రమంలో భాగంగా లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. దీనికి మంగళవారం తుది గడువు కావడంతో అంగీకరించిన వారందరూ ఆ రోజున రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయకపోతే పెద్ద ఎత్తున తొలగింపు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలను వైట్‌హౌస్ ఆదేశించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం. కాగా చెప్పినట్లు రాజీనామా చేసిన ఉద్యోగులకు ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ ఇచ్చి ఆ ఎనిమిది నెలల కాలానికి వేతనాలు, ఇతర ప్రయోజాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు కోసం ప్రభుత్వానికి 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు కానుంది. అయితే ఉద్యోగుల తగ్గింపుతో దీర్ఘకాలికంగా ఏటా 28 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు.

## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# మోగిన నగారా




**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీజీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.

**అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్**

రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1

అక్టోబర్ 9 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్

అక్టోబర్ 9 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం

అక్టోబర్ 11 – నామినేషన్ల దాఖలు తుది గడువు

అక్టోబర్ 12 – నామినేషన్ల పరిశీలన

అక్టోబర్ 15 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు

అక్టోబర్ 23 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలివిడత ఎన్నికలు

నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2

అక్టోబర్ 13 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్

అక్టోబర్ 13 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం

అక్టోబర్ 15 – నామినేషన్ల దాఖలు తుది గడువు

అక్టోబర్ 16 – నామినేషన్ల పరిశీలన

అక్టోబర్ 19 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు

అక్టోబర్ 27 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు

నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1

అక్టోబర్ 17 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్

అక్టోబర్ 17 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం

అక్టోబర్ 19 – నామినేషన్ల దాఖలు తుది గడువు

అక్టోబర్ 20 – నామినేషన్ల పరిశీలన

అక్టోబర్ 23 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు

అక్టోబర్ 23 – సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా

అక్టోబర్ 31 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2

అక్టోబర్ 21 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్

అక్టోబర్ 21 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం

అక్టోబర్ 23 – నామినేషన్ల దాఖలు తుది గడువు

అక్టోబర్ 24 – నామినేషన్ల పరిశీలన

అక్టోబర్ 27 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు

అక్టోబర్ 27 – సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా

**నవంబర్ 4 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన**

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 3**

అక్టోబర్ 25 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్

అక్టోబర్ 25 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం

అక్టోబర్ 27 – నామినేషన్ల దాఖలు తుది గడువు

అక్టోబర్ 28 – నామినేషన్ల పరిశీలన

అక్టోబర్ 31 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు


అక్టోబర్ 31 – సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా

నవంబర్ 8 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవ్వరికి నష్టం రాదు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు




**రూ. 5కే భోజనం**

గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు.తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (ాఉఊఉ) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

# ఆ ఉద్యోగాల్లో 66 శాతం మంది వారే!

తెలంగాణ గ్రూప్ 1 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. నోటిఫికేషన్ విడుదల చేసిన 14 నెలలోపే ఫలితాలను విడుదల చేసి రికార్డు నెలకొల్పింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. 562 మంది గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈసారి ఫలితాల్లో మహిళలు గణనీయమైన పురోగతి సాధించడం విశేషం. జనరల్ మెరిట్ టాప్ -10లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇక టాప్–50లో 25 మంది, టాప్–100లో 41 మంది మహిళలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళా ప్రాతినిథ్యం పెరుగుతూ వస్తోందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో మహిళా అధికారుల సంఖ్య బాగా పెరుగుతోంది. తాజాగా వెల్లడైన గ్రూప్–1 ఫలితాల ఆధారంగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు కొత్తగా కేటాయించిన ఉద్యోగుల్లో 66 శాతం మంది మహిళలు ఉన్నారు. శిక్షణ పూర్తైన తర్వాత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లుగా జీఎస్టీ సంబంధిత వ్యవహారాలను వీరు పర్యవేక్షిస్తారు.

**48 మందిలో 31 మంది వారే!**

తెలంగాణ వాణిజ్య పన్నుల విభాగంలో ప్రస్తుతం 8 మంది మహిళా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఈ డిపార్ట్‌మెంట్‌లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతోందని సీనియర్ అధికారి కె. హరిత తెలిపారు. 1990 ప్రాంతంలో తన బ్యాచ్‌లో తానొక్కరే మహిళా సీటీవోగా ఉన్నానని గుర్తు చేసుకున్నారామె. తాజాగా ప్రభుత్వం 48 మందిని సీటీవోలుగా నియమించగా, వీరిలో 31 మంది మహిళలు ఉండటం విశేషం.



**కీలక పోస్టుల్లో 24 మంది**

కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో అదనపు కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్ల సహా 34 కీలక పోస్టులు ఉన్నాయి. వీటిల్లో 24 మహిళలు ఉన్నారు. 1996లో 8 మంది మహిళలు ఈ విభాగంలో చేరారు. అప్పటి నుంచి క్రమంగా మహిళా ఉన్నతోద్యోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత చాలా మంది అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయారు. వీరిలో ఎక్కువ మంది పురుషులు ఉన్నారు. దీంతో తెలంగాణ వాణిజ్య విభాగంలో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుని తమదైన ముద్ర వేయడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి మెరుగైన విశ్లేషణాత్మక నైపుణ్యాలు అవసరమని సీనియర్ మహిళా అధికారి ఒకరు అన్నారు. వాణిజ్య పన్నులకు సంబంధించిన నియమ నిబంధనలు తరచు మారుతుంటాయని, దానికి అనుగుణంగా ఉద్యోగులు అప్‌డేట్ కావాల్సి ఉంటుందని వివరించారు. ఉద్యోగ, వ్యక్తిగత జీవితాన్ని బాలెన్స్ చేసేవిధంగా ఉండడం వల్లే ఎక్కువ మంది మహిళలు ఈ వాతావరణంలో పనిచేయడానికి ఇష్టపడుతున్నారని వెల్లడించారు. గతంలో వాణిజ్య పన్ను శాఖ కమిషనర్లుగా పనిచేసిన టికె శ్రీదేవి, నీతు ప్రసాద్ (%చీవవ్‌బ ూతీఝుయిుస%) వంటి అధికారులు మహిళా శక్తిని చాటిచెప్పారు. సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం చెలాయించే ఉన్నత ఉద్యోగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని చెప్పడానికి వాణిజ్య పన్నుల విభాగం నిదర్శనంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం


-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

**హైదరాబాద్ :** స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్కడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..



-మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని వ్యాఖ్యానించారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు ఏరంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

## సరస్ మేళా.. గ్రామీణ స్ఫూర్తికి అద్దం పడుతోంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**హైదరాబాద్:** శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. "మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి" అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్‌ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది. హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?రఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది. ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రైమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు. ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం.ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ?1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం. ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్?500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4 అంటీ?డ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్‌ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీ?డ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్?2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్ ) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి. ట్రంప్ హెచ్?1బీ మార్పు భారత?అమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది. టాటా రద్దు, టెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక. దీర్ఘకాలంలో, భారత్ స్వయం సమద్ధి ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది, ట్రంప్ పునరాలోచనలకు దారి తీస్తుంది.

## ఆధునిక భారతదేశానికి రూపశిల్పి



ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభా శాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్. వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 – 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కరణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడం లో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభు త్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. బ్రిటీష్, భారతీయ అధికారు లచే విశ్వసించ బడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలం లోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్సరాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికు డిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హోం శాఖలో గుమాస్తాగా ఉద్యోగం లో చేరాడు. 1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు. స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాల యంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించాడు. 1942–47 మధ్య సంస్కర ణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజ కీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితు డయ్యాడు. 1947–51 సంవత్స రాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమిం చ బడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళికకు ప్రత్యామ్నాయంగా దేశ విభజ నకు సంబంధించి ఆయన రూపొందించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వ భౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధిం చిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం. భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నా య ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహ మ్మద్ అలీ జిన్నా అంగీక రించారు. మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడం పై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించ డానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహ రించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చు కున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారి తీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయ డంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్ టౌన్‌లో మరణించాడు.

## భాషలను సజీవంగా ఉంచేది అనువాదం




అనువాదం అంటే సంస్కృత భాషలో పునఃకథనం అని అర్థం. ఒకరు చెప్పిన దానిని మరొకరు చెప్పడం అన్నమాట. ఆధునిక యుగంలో ఒక భాషలో చెప్పిన విషయాన్ని మరొక భాషలో చెప్పడం అనే ప్రక్రియకు "అనువాదం" అనే పేరు స్థిరపడి పోయింది. ప్రపంచ దేశాలలోని ఒకరికొకరు అర్థం చేసుకునేందుకు సహకరించే ముఖ్యమైన అనువాద క్రియకు సంవత్సరంలో ఒక రోజు కేటా యించాలని అంతర్జాతీయ అనువాదకుల సమాఖ్య నిర్ణయించింది. అంతర్జాతీయ అనువాద దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 30న నిర్వహించబడుతుంది. లాటిన్ మరియు హిబ్రూ నుండి గ్రీకు భాషలోకి బైబిల్ ను అనువదించిన సెయింట్ జెరోమ్ గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. జెరోమ్ సెప్టెంబర్ 30, 420 న మరణించాడు. అనువాద క్రియ ఎంతటి ముఖ్యమైనదో 1953లోనే ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రాన్స్‌లేటర్స్ గుర్తించారు. అంతర్జాలం ప్రపంచాన్ని ఓ కుగ్రామంలో మార్చి వేసిన ఈ తరుణంలో ఒకరి భాష ఒకరు అర్థం చేసుకోవాల్సిన, మాట్లాడు కోవాల్సిన ఆవశ్యకత పెరిగింది. ఈ క్రమంలోనే మే 24, 2017న యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 30న అంతర్జా తీయ అనువాద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయిస్తూ దీనికి ఆమోదాన్ని తెలిపింది. అంతర్జాతీయ అనువాద దినోత్సవాన్ని మొట్టమొదట 1991 లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డెస్ ట్రాడక్టియర్స్ (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రాన్స్లేటర్స్) స్థాపించారు. ఎఫ్ ఐ టి అనేది ప్రపంచ వ్యాప్తంగా అనువాదకులు, వ్యాఖ్యాతలు మరియు పరిభాషకులను సూచించే అసోసియేషన్ల అంతర్జాతీయ సమ్మేళనం. అనువాదం అనేది అతి ముఖ్యమైనది. ప్రపంచంలోని దేశాలన్నీ ఒకరికొకరు అర్థం చేసుకు నేందుకు సహకరించేది అనువాదమే. ఎందుకంటే ప్రపంచంలోని ఒక్కో దేశంలో ఒక్కో భాష చెలామణిలో వుంటుంది. ఆయా భాషలను తమ సొంత భాషలోకి అనువదించి నపుడే వారికి విషయం అర్థం అవుతుంది. అలా అర్థం చేసుకున్నప్పుడే వివిధ దేశాల నాగరికతలు మనకు తేట తెల్ల మవుతాయి. అందుకే అనువాదం అనేది ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించు కున్నది. దేశాలను ఏకతాటిపైకి తీసుకు రావడంలో, అభివృద్ధికి దోహదం చేయడంలో మరియు ప్రపంచ శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో అంతర్జాతీయ అనువాద దినోత్సవం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భాషా సేవా పరిశ్రమలో అనువాదకులు, వ్యాఖ్యాతలు మరియు ఇతరుల ముఖ్యమైన పనిని గుర్తించడానికి ఈ రోజు గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. మారుతున్న కాలాలలో సాంస్కృతిక వార సత్వాన్ని ప్రోత్సహించడం". భాషల మధ్య సహకారాన్ని సులభతరం చేయడం, అభివృద్ధికి తోడ్పడటం మరియు ప్రపంచ శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత మరియు భవిష్యత్ మాట్లాడేవారికి భాషలను సజీవంగా ఉంచడానికి దేశీయ భాషలను పరి రక్షించడానికి, అట్టడుగు సంస్కృతులను రక్షించడానికి ఆధునిక కాలపు సాంకేతిక పురోగతిని ఉపయో గించు కోవచ్చు. ప్రపంచంలో 6,500 కు పైగా మాట్లాడే భాషలు ఉన్నాయి. భాషా అడ్డంకులను అధిగ మించడం సవాలుగా ఉంది. అనువాదకులు మరియు వ్యాఖ్యాతలు దీన్ని సులభతరం చేస్తారు. అనువాదం మరియు వ్యాఖ్యానం రెండు వేర్వేరు విషయాలు. అనువాదంలో వ్రాత పూర్వక పదం ఉంటుంది. వ్యాఖ్యానంలో మాట్లాడే పదం ఉంటుంది. ఒక పుస్తకం లేదా నివేదికను వేరే భాషకు మార్చాల్సిన అవసరం ఉంటే, అనువాదకుడు అవసరం. వ్యాఖ్యాతలు మాట్లాడే సమాచారాన్ని తీసుకొని మరొక భాషలో అర్థమయ్యేలా చేస్తారు. వ్యాఖ్యానం కేవలం మరొక భాషను తెలుసు కోవడం కాదు. వ్యాఖ్యాతలు సంస్కృతిని కూడా అర్థం చేసుకోవాలి. మానవ చరిత్రను పరిరక్షించడంలో అనువాదకులు కీలక ఏజెంట్లు. అనువాదకుడు మరియు వ్యాఖ్యాత అనేది ప్రజల మధ్య సంభాషణను సులభతరం చేసే ఒక లక్ష్యానికి అంకితమైన రెండు వృత్తులు. వ్యక్తులు ఒకరినొకరు బాగా అర్థం చేసు కోవడానికి సహాయ పడేటప్పుడు అనువాదకులు మరియు వ్యాఖ్యాతలు ఇద్దరూ అవసరం. ఒక విదేశీ దేశంలో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించే టప్పుడు వారు వైవిధ్యం చూపుతారు. వారు ఆసుపత్రుల లోని రోగులకు, పాఠశాలల్లోని విద్యార్థులకు మరియు దేశ, విదేశాలలో పనిచేసే మీడియా ప్రతినిధులకు, కూడా సహాయం చేస్తారు. ఇప్పుడు ప్రపంచంలోని ఎన్నో భాషలకు చెందిన సాహిత్యం, ఇంకా ఆయా దేశాలు అనుసరించే చట్టాలు... తదితర విషయాలన్నీ కేవలం అనువాదంపైనే ఆధారపడి వున్నాయి. అవసరం ఉన్నందున, అనువాదకులు మరియు వ్యాఖ్యాతలకు అధిక డిమాండ్ ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో, అనువాదకుడు మరియు వ్యాఖ్యాత ఉద్యోగాలు 2024 నాటికి 29% పెరుగుతాయని భావిస్తున్నారు. అత్యధిక డిమాండ్ ఉన్న భాషలలో స్పానిష్, రష్యన్, ఫ్రెంచ్ మరియు జర్మన్ ఉన్నాయి. అరబిక్, చైనీస్, జపనీస్, హిందీ మరియు కొరియన్ భాషలలో క్రమంగా పెరుగుతున్న ఇతర భాషలు. ఇక అనువాదం ప్రక్రియను చూస్తే ఇదివరకు సంస్కృతం, ఆంగ్లం నుంచి మన తెలుగు భాష లోకి ఎన్నో నవలలు, గ్రంథాలు అనువదించ బడ్డాయి. అంతర్జా తీయంగా ప్రఖ్యాతి గాంచిన నవలలతో పాటు, పలు భారతీయ భాషల్లో కూడా జనరంజకంగా పేరొందిన ఎన్నో నవలలను తెలుగు రచయితలు మన భాషలోకి అనువదించారు. శరత్ చంద్ర ఛటర్జీ కలం నుండి జాలువారిన బెంగాలీ నవల "దేవదాసు"ని తెలుగులోకి అనువదించిన చక్రపాణి, తన రచనాశైలి ద్వారా అందులోని పాత్రలను అచ్చమైన తెలుగు సంప్రదాయానికి తగ్గట్టుగా మలిచి, శరత్‌బాబు తెలుగువాడే అన్న భావనను పాఠకులకు కలిగించడం విశేషం. అందుకే దేవదాసు నవలకు తెలుగులో కూడా బ్రహ్మరథం పట్టారు. భారత్, పాకిస్తాన్ విభజన నేపథ్యంలో రూపుదిద్దుకొని సంచలనాత్మకంగా నిలిచిన హిందీ రచయిత భీష్మ సహనీ నవల "తమస్". ఇదే నవలను శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలుగులోకి అనువదించారు. ప్రపంచ ప్రఖ్యాత రచయిత మక్సిమ్ గోర్కి కలం నుండి జాలువారిన అత్యద్భుత మైన రచన "మదర్". అమ్మ పలుమార్లు తెలుగులోకి అనువాద మయింది. సోవియట్ ల్యాండు నెహ్రు అవార్డు గ్రహీత మరియు స్వాతంత్ర్య సమర యోధులు క్రొవ్విడి లింగరాజు ఈ నవలను తెలుగులోకి అనువదించిన తీరు అమోఘం. క్రైస్తవ సాహిత్యంలో మానవత్వానికి, మనిషి మనుగడకు ఒక అర్థాన్నిచ్చిన కథ బెన్‌హర్. జనరల్ లూ వాలస్ కలం నుండి జాలువారిన ఇదే నవలను మాడభూషి కృష్ణప్రసాద్ తెలుగు లోకి అనువదించారు. టాల్‌స్టాయ్ కలం నుండి జాలువారి, ప్రపంచ సాహిత్య చరిత్రలోనే మైలురాయిగా నిలిచిన నవల "ఆన్నా కరేనీనా". ఇదే నవలను శ్రీ తాపీ ధర్మారావు గారు తెలుగులోకి అనువదించడం విశేషం. తెలుగు భాషలోకి అనువాదం అయినట్లుగా, తెలుగు నుండి ఇతర భాషలలోని అనువదింప బడిన రచనలు తక్కువ అనే చెప్పాలి. అను వాదాలను మూలరచనను యథాతథంగా తెలుగులోనికి తర్జుమా చేయడం ఒక పద్ధతి కాగా ఆ మూల రచన సారం చెడకుండా స్వేచ్ఛానుసరణ చేయడం ఇంకొక పద్ధతి. ఆంగ్ల మాధ్యమ చదువులో, తెలుగు రాష్ట్రాలలో స్వభాష నిర్లక్ష్యానికి గురవుతున్న వేళ.. తెలుగు భాషలో మరిన్ని అనువాద రచనలు రావాలని, ఇతర రాష్ట్రాల, దేశాల సాహిత్యం తెలుగు పాఠకులకు, ప్రజానీకానికి అందాలని ఆశిద్దాం.

# ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





**మహా అన్న ప్రసాదాల వితరణ.**

**వందలాదిగా తరలివచ్చిన దేవీ భక్తులు.**

**అగ్నిధారన్యూస్ ఖమ్మంసెప్టెంబర్ 29:**దేవి శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా సోమవారం ఖమ్మం నగరం 14వ డివిజన్ కొత్తగూడెం లో సిపిఐ కార్యాలయం ఎదుట శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం అర్బన్ ఖానాపూరం హవేలీ పోలీస్ స్టేషన్ ఎస్సైలు దాట్ల శ్రావణ్ కుమార్, కె.మధు, కార్పొరేటర్ రావూరి కరుణ, ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావులు హాజరయ్యారు. పూజా కార్యక్రమాలతో నైవేద్యం అందించారు. వేలాదిగా వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ మహా అన్న ప్రసాదాల వితరణకు దాతలు కొత్తగూడెం ప్రాంత ప్రజల సహకారంతో నిర్వహించామని గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు కొత్తగూడెం సిపిఐ కార్యాలయం ఎదుట అమ్మవారి ప్రతిష్టాపన చేసి నవరాత్రి ఉత్సవాలతో పాటు గత అనేక సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించటం సంతోషకరమైన విషయం అన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు, బతుకమ్మ సంబరాల సందర్భంగా సాంస్కృతిక కార్య క్రమాలు జరుపుకోవడం వల్ల అమ్మవారి దీవెనలతో పాటు ప్రత్యేక శోభను తీసుకొస్తాయని కొనియాడారు,అమ్మవారి ఆశీస్సులతో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు ఇంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్. యాకూబ్, గడ్డం నాగయ్య, జొనలగడ్డ వెంకటేశ్వర్లు, చాగంటి వెంకటనర్సయ్య, పొట్ట ప్రసాద్, ఎస్ కే మీరా, ముద్ర పోయిన అప్పారావు, బుడిగ వెంకన్న, మాకనబోయిన నాగేశ్వరరావు, ఎస్.కె ఫకీర్, పగడాల వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మీనారాయణ, జంగాల రాజు, లక్క రేణుక, అమరారపు వెంకటమ్మ, బుడిగె ఉపేందర్, పగడాల శ్రీనివాసరావు, చింతకా యల హనుమంతరావు, ఎస్కే లాల్ టెంట్, కర్రి కళావతి, రామానుజం లాలమ్మ, శీతల రమాదేవి, చాగంటి వెంకన్నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ అధినేతకు ఘన స్వాగతం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి మధ్యప్రదేశ్ భోపాల్ నుండి తన స్వగ్రామం బసంత్ నగర్ కు కుటుంబ సమేతంగా విచ్చేసిన సందర్భంగా రామగుండం రైల్వేస్టేషన్ లో సోమవారం రోజు ఆలయ ఫౌండేషన్ , అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి మెడలో పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. నేటి నుండి 2వ తేదీ వరకు బసంత నగర్ లో తన స్వగృహం లో సద్దుల బతుకమ్మ , దసరా వేడుకలను తన కుటుంబ సభ్యులతో పాటు వారి చిన్ననాటి స్నేహితులతో జరుపుకొనున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సిఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, కొంకటి లక్ష్మణ్, నరహరి రావు, పానుగంటి రాజలింగం, మంథెన రాజేష్, రామంచ తిరుపతి, ఈర్ల శ్రీనివాస్, కొలుగురి వెంకటేష్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** దుర్గామాత శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం కమాన్ పూర్ మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత అమ్మవారిని మరియు కిష్టంపల్లె వారి ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ లో దుర్గామాత అమ్మవార్ల ను కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కోలేటి చంద్రశేఖర్, గుర్రం లక్ష్మీమల్లు, పోల్దాసరి సాయికుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుందారపు సత్యం, భూపెల్లి మల్లేష్, తోట రాజ్ కుమార్, చిప్పకుర్తి శ్రీనివాస్, కొసన అనిల్, సాన సురేష్ లు పాల్గొన్నారు

## ఘనంగా జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కామన్పూర్ ఛత్రపతి యువ సేన అధ్యక్షులు జంగపల్లి సతీష్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సినియర్ నాయకులు ఇనుగంటి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సినియర్ నాయకులు. పిన్ రెడ్డి, కిషన్ రెడ్డి, గడప కిష్టా మూర్తి, మెరుగు కుమార్, మేడగొని విజయ్, ఛత్రపతి యువ సేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన శ్రీలత అనారోగ్యంతో బాధపడుతూ మేరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును 51500రూపాయలు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు పేద ప్రజలు సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించండి

**ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి కి విన్నపం**

**పార్టీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేద్దాం గుజ్జుల మహేష్**


**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతున్న సమయంలో గుజ్జుల మహేష్ మండల అధ్యక్షుల బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ జెండాను భుజాన మోసి,ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి. తన సొంత నిధులతో అనేక కార్యక్రమాలను చేపట్టి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. కష్టకాలంలో పార్టీకి అండగా ఉండి.కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసిన గుజ్జుల మహేష్ కి కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గుజ్జుల మహేష్ కు జడ్పిటిసిగా అవకాశం కల్పిస్తే తలకొండపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని యువకుడిగా అందరికీ అందుబాటులో ఉండి పనిచేసే



అవకాశాన్ని కల్పించాలని అధిష్టానాన్ని కోరారు.

## మహిళలోకానికి ఆదర్శం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి నాయకులు మల్క కొమురయ్య.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా (అండర్-21 విభాగం) ఫైనల్ మ్యాచ్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్ పై గెలుపొంది వరల్డ్ ఛాంపియన్ గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకం ఎగరేసిన పెద్దపల్లికి చెందిన తానపర్తి చికిత, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి నాయకులు మల్క కొమురయ్యను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో చికిత ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్సీకి వివరించారు. ఆర్చరీ పోటీల్లో అసాధారణ మైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రశంసించారు. సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. ఈ విజయం కేవలం చికిత ఒక్కరిదే కాదు, ఇది దేశం గర్వించదగ్గ విషయం అని కొనియాడుతూ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లక్ష రూపాయలను ఆర్థికసాయం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ, ప్రతిభను వెలికితీయడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్సీ అభినందించారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**దుర్గామాతను దర్శించుకున్న ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ లావణ్య కృష్ణ ప్రసాద్ యాదవ్ దంపతులు**



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహ దాత ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి లావణ్య కృష్ణ ప్రసాద్ యాదవ్ దంపతులు కుటుంబ సభ్యులు దేవి శరన్నవరాత్రులలో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గమ్మ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. దుర్గామాతను దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఓడి బియ్యం నింపి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంగళహారతి ఇచ్చి, అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో లక్ష్మీపల్లి గ్రామం ఉమ్మడి మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో అభివృద్ధి చెందాలని యువత భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా మారేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నట్లు ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ సభ్యులు యువకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావం సేవలకు చిరస్థాయి గుర్తింపు

**కెవిఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా.**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం. సమాజంలో చిరస్థాయిలో కీర్తింప బడుతాయని. కెవిఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు అన్నారు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు గత కొన్ని సంవత్సరాలు. డి ఎం ఎచ్ ఓ గా విధులు నిర్వర్తించిన డాక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలువురు అధికారులు కందుకూర్ డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ గీత. ఆమనగల్ డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున. సన్మాన కార్యక్రమానికి హాజరై డి ఎం ఎచ్ ఓ వెంకటేశ్వరరావుని




శాలువాతో సత్కరించారు అనంతరం ఎం హెచ్ ఓ వెంకటేశ్వరరావు. అధికారి చేసిన సేవలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో, జిల్లా డెమో అధికారి శ్రీనివాస్.ఎ ఓ షఫీ. ప్రోగ్రాం అధికారి అక్రమ్.డాక్టర్ రచన.జిల్లా అధికారి వినోద్. అన్నపూర్ణ.తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి విద్యుతు లైట్ల అందజేత

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ గ్రామ పంచాయతీకి తన సొంత డబ్బుతో 1లక్ష రూపాయలతో 100 ఎల్ఈడి విద్యుత్ బల్బులను కోట మైసమ్మ గుడి వద్ద గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది. అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి

**ఎస్జిటి ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిజ్వాల సందీప్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థానంలో నూతన భవనం మంజూరు చేయాలని ఎస్జిటి ఫోరం ఉపాధ్యక్షుడు పులిజ్వాల సందీప్ ప్రజావాణి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ కి ఎస్జిటి ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఊరుకొండ మండలంలో గుడిగానిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల శిథిలావస్థలో ఉన్నందున, నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణం చేయాలని కోరారు.





# సమాజంలో ప్రతి ఒక్కరూ దైవ భక్తి మార్గంలో నడుచుకోవాలి

**శ్రీ తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి రూ.5,00,000 లతో సహకారం**

**ఆలయ కమిటీ నిర్వాహకులకు 100000 లక్ష రూపాయల చెక్కు అందజేత**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి** మాడుగుల మండలంకాట్రామ్ తండాలోశ్రీ తుల్జా భవానీ మాతవిగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అనంతరం అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని,ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని తెలియజేస్తూ, దేవాలయాల అభివృద్ధికి ఎప్పుడు తన తోడ్పాటు ఉంటుందని,తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగామొదటగా ఆలయానికి కలరింగ్ పనులు రూ.4,00,000నాలుగు లక్షలతో పూర్తి చేసి,ఈరోజు విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా 1,00,000 చెక్ రూపకంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశామని పేర్కొంటూ,అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూమా తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే స్పందించి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ ఆలయ కలర్స్ పనుల పూర్తి చేసేందుకు రూ, నాలుగు లక్షల తో పాటు ఈరోజు మరో ఒక లక్ష రూపాయలు చెక్ రూపకంగా అందించి,ఇచ్చిన హామీ కంటే పెద్ద మొత్తంలో సహకారం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని అమ్మవారి ఆశీస్సులతో వారు ఇంకా గొప్ప స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్రావత్ హంసి రాంలాల్, ఆలయ కమిటీ సభ్యులు కాట్రావత్ అమర్ సింగ్,రవీంద్ర పుజారి,యూత్ ప్రెసిడెంట్ పవన్,నరసింహ,దేవు,రాములు,రాజ్ కుమార్, హరి, రాజు, మంగు,మోహన్ లతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ స్థాపించి విజయదశమితో వంద సంవత్సరాలు పూర్తి

**సంఘం 100 ఏళ్లు హిందూ రాష్ట్రమనే మహా స్వప్నానికి కొత్త దశ**

**1925లో నాగపూర్ లొ నాటిన ఒక చిన్న విత్తనం**

**నేడు శతాబ్దం పూర్తి చేసిన విశాల మహావృక్షం**



**అగ్ని ధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో గ్రామంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపం దగ్గర ఆర్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూ సంఘటన–చీలికలతో ఉన్న సమాజాన్ని ఒకే శక్తిగా మలచడం. సాంస్కృతిక పునరుజ్జీవనం– హిందుత్వంను జీవన విధానంగా నిలబెట్టడం.1925 సంవత్సర విజయదశమి నాడు స్థాపించబడి, 2025 సంవత్సర విజయదశమి తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ జీ, గురూజీ, భారత మాత చిత్రపటాలతో పూలమాలతో అలంకరించి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం పూర్వ ఆర్ఎస్ఎస్ కార్యకర్త మేకల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.... అంటే వ్యక్తిత్వ నిర్మాణం క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సేవతో నిండిన జీవితం. శతాబ్దం పూర్తి కావడం అంటే ఇది ఒక ముగింపు కాదు, ఒక కొత్త ఆరంభం.అఖండ హిందూ సమాజం కోసం శతాబ్దపు శంఖనాదం. భవిష్యత్తు భారత్ శక్తివంతమైన, ఐక్యమైన, అజేయమైన భారత్ కోసం మార్గదర్శనం. వ్యక్తిత్వ నిర్మాణం– హిందూ సంఘటన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్ల యాత్ర 1925లో నాగపూర్‌లో ఒక చిన్న విత్తనం నాటబడింది. అది కేవలం ఒక సంస్థ కాదు ఒక జీవన దిక్సూచి.నేడు అది కోట్లాది హృదయాలను మలిచిన విశాల వటవృక్షం.1925లో పరమ పూజ్య డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించిన సంఘ్ ఆ సమయంలో ఒక చిన్న కిరణం మాత్రమే.కానీ నేడు అది కోట్లాది స్వయంసేవకుల అది ఒక ఆలోచన, ఒక ఆత్మవిశ్వాసం. అది శక్తి, సేవ, శిక్షణ, క్రమశిక్షణల కలయిక అన్నారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్టాండ్లు, డిపోల ఆధునీకరణకు శ్రీకారం

వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ ఆధునీకరణకు తెలంగాణ ప్రభుత్వం రూ.108 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో వనపర్తి బస్టాండు, బస్ డిపోతోపాటు పెబ్బేర్ బస్టాండు ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభమవనున్నాయి. పేవ్‌మెంట్లు, సిసి ఆవరణల ఏర్పాటుతో బస్టాండ్ల రూపు మారనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు.

# బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే దంపతులు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ప్రకృతిలో విరబూసే రకరకాల పువ్వులతో అలంకరణ చేసి పువ్వులనే దేవతగా పూజించే బతుకమ్మ పండుగ, తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే తన స్వగృహంలో బతుకమ్మను ఎత్తుకొని గ్రామంలో బతుకమ్మ వేడుకలను తన సతీమణి పావనితో కలిసి ప్రారంభించారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే సద్దుల బతుకమ్మ పండుగని నియోజకవర్గంలోని మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు గోపికృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన చెన్నమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతురాలి నివాసానికి చేరుకొని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఉంటానని భరోసా కల్పిస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మట్ట వెంకటయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్,గోరేటి భరత్, కూన పాండు కున జనార్దన్, కూన కృష్ణయ్య, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్.



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్ 29:**ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. 2 విడతలలో స్థానిక సంస్థల,2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని ఆదేశించారు.బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.పి.ఓ.వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసవాల సంఖ్యను పెంచాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్ష.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్ 29:**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.......ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100 శాతం జరిగేలా చూడాలని అన్నారు.ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని , పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీవీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ట్రైని డిప్యూటీ కలెక్టర్



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్ 29:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

# దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి





**నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆమనగల్ మున్సిపాలిటీ లోని దుర్గా భవానీ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించిన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకొని,కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేస్తూ. అమ్మవారి దర్శనానికి ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగాఆమనగల్ పట్టణ కేంద్రంలోనూతనంగాప్రారంభోత్సవం జరుపుకున్న నందిని మొబైల్స్ స్టోర్ ను సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రో.మహేష్ కి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా భవానీ ఉత్సవ కమిటీ సభ్యులు నందిని మొబైల్స్ ప్రో.మహేష్ లతో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులుజైపాల్ రెడ్డి, శ్రీరాములు, నరేందర్ గౌడ్,మల్లేష్ నాయక్,రమేష్ నాయక్, యాదయ్య,కొండల్ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు





**బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**

**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సిబ్బంది.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్** తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ వేడుకలు పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువుపై పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలోని ట్యాంక్ బండ్ పై పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు బాగున్నాయన్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను పెద్దపల్లి పట్టణ నియోజకవర్గ మహిళా మణులు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఆ తల్లి దయతో ప్రజలు సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ ఏఈ సతీష్,ఆర్ ఐ మనోహర్, మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి గా ముమ్మదేవి అమ్మవారు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** దేవి నవరాత్రులలో భాగంగా సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు సోమవారం సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సరస్వతి దేవిగా దుర్గమ్మ

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం దుర్గమ్మ సరస్వతి దేవిగా అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు అర్చకులు మల్లికార్జున స్వామి సంగమేశ్వర స్వామి గ్రామంలోని చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు సరస్వతి అష్టోత్తర శతనామావళి పారాయణ, లలిత సహస్రనామ పారాయణ గాయత్రి మంత్ర పారాయణ చేశారు ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఓం ఐం హ్రీం శ్రీం చాముండాయ నమః అంటూ అమ్మవారిని కీర్తించి స్తుతించారు వేదమంత్రాలతో సరస్వతి అమ్మవారికి కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

# జీ.ఓ.12 ను సవరించాలి




**బీసీ డబ్ల్యూ యు - (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్,**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** జీ.ఓ.12 ను సవరించాలని బీసీ డబ్ల్యూ యు - (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్, డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ అనుబంధ పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 4వ మహాసభలు శ్రామిక భవన్ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ హాజరయ్యారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు.అందులో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికుల చట్టాలు అయిన కేంద్ర కార్మిక చట్టం, అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టాలను 4 లేబర్ కోడ్ లలో కలిపారని అన్నారు. సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా ఇతర శాఖలకు మళ్లిస్తున్నారని అన్నారు. కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన అధ్యక్షకార్యదర్శులుగా తుంగపిండి మల్లేష్, వేల్పుల కుమారస్వామి, కోశాధికారిగా గుండు కనుకయ్య, ఉపాధ్యక్షులుగా గౌరక్కగారి శ్రీనివాస్,సరిగొమ్ముల మధు, మురుకుంట్ల భారతి, కె .సదానందం మంథని సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా సీపెల్లి రవీందర్ రాసపెల్లి పరమేష్, విజయలక్ష్మీ, బెక్కం స్వామి ఎం.కొమురయ్య కమిటీ సభ్యులుగా మహేందర్ మేకల శేకర్,బంగారి మోహన్, వై.సత్యనారాయణ పొచం అశోక్ రాజయ్య అంజయ్య హరీష్,జక్కుల రాజయ్య,కాసగాని అశోక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## వితంతు వృద్ధాప్య పిన్షన్లు ఇంకా ఎన్నాళ్ళు ఎదురు చూపులు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండిడ్:** మహమ్మాదాబాద్ స్థానిక బీజేపీ నాయకులు మండల పరిధిలోని గాదిర్యాల్. నంచర్ల. చౌదర్పల్లితాండ గ్రామస్థులతో కలిసి బీజేపీ నాయకులు సోమవారం ప్రజావానిలో నూతన వితంతు. వృధాప్య. పెన్షన్స్ కోసం కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది బీజేపీ మండల అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం వృద్దులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. వృద్దులకు 4.వేల రూపాయలు ఇంకా ఎప్పుడు ఇస్తారు..ఇంటి పెద్దను కోల్పోయిన మహిళలు వారికీ వితంతు. పెన్షన్స్ రాక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చినా హామీలు నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కృష్ణ. కాశినాథ్. చంద్రుడు. బాలరాజు. గొల్ల సుజాత. శీలం అంజిలమ్మ. వెంకటమ్మ. తదితర మహిళలు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ వేడుకలు



**అగ్ని ధార గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 29** సద్దుల బతుకమ్మ వేడుకలు చెన్నూరు నియోజకవర్గం ఇందారం గ్రామం పరిధిలో వైభవంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా అందమైన పూలతో బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరీ దేవిని పెట్టి పలు వీధుల్లో మహిళలు బతుకమ్మలతో ఆటపాటలతో పాటు కోలాట నృత్యాలతో అలరించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను గురించి వివరిస్తూ చుట్టూ తిరుగుతూ మహిళలు పాటలు పాడారు.

## ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్రం



దేశవ్యాప్తంగా పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్రం దాదాపు 72,300 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. దీని కోసం రూ.2,000 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.10,900 కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఉచిత ఛార్జర్లను అందించే నిబంధనకు అంగీకరిస్తే ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్సులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్న ప్రదేశాల్లో ఈవీ ఛార్జింగ్ పరికరాలపై 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. నగరాలు, హైవేల వెంట ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వం సెటప్ ఖర్చులలో 80 శాతం, ఛార్జింగ్ పరికరాల ఖర్చులలో 70 శాతం సబ్సిడీని అందిస్తుంది. ఇది రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, బస్ డిపోలు, మెట్రో స్టేషన్లు, మునిసిపల్ పార్కింగ్ స్థలాలు, హైవే టోల్ ప్లాజాల వంటి ప్రదేశాలకు వర్తిస్తుంది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) ఈవీ పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ల విస్తరణకు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (పీఐఏ)గా పనిచేయనుంది. సబ్సిడీని రెండు దశల్లో ఇవ్వనునారు. నిబంధనలు, పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన తర్వాత నిధులు విడుదలవుతాయి. ఈ పథకంలో భాగంగా పది లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన పట్టణ కేంద్రాలు, స్మార్ట్ సిటీలు, మెట్రోతో అనుసంధానం ఉన్న పట్టణాలు, రాష్ట్ర రాజధానులు, అధిక జనసాంద్రత కలిగిన జాతీయ, రాష్ట్ర హైవేలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ చార్జీల పెంపు

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ సేవలను వినియోగించే వారికి తపాలా శాఖ ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. స్పీడ్ పోస్ట్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించగా, పెరిగిన కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. అదే సమయంలో వినియోగదారులను ఆకట్టుకునేలా ఈ-కామర్స్ సంస్థల తరహాలో ఓటీపీ ఆధారిత డెలివరీ వంటి పలు ఆధునిక సేవలను కూడా ప్రవేశపెట్టింది.దాదాపు 13 ఏళ్ల తర్వాత స్పీడ్ పోస్ట్ చార్జీలను సవరించినట్లు తపాలా శాఖ తన ప్రకటనలో పేర్కొంది. చివరిసారిగా 2012లో రేట్లను మార్చారని, అప్పటి నుంచి నిర్వహణ వ్యయం గణనీయంగా పెరగడంతో చార్జీలను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు వివరించారు.ఈ చార్జీల పెంపుతో పాటు వినియోగదారులకు మెరుగైన, సురక్షితమైన సేవలు అందించేందుకు పలు కొత్త సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. వీటిలో అత్యంత ముఖ్యమైనది ఓటీపీ ఆధారిత డెలివరీ. ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థల మాదిరిగానే ఇకపై పోస్ట్‌మ్యాన్‌కు ఓటీపీ చెబితేనే పార్సిల్‌ను డెలివరీ చేస్తారు. ఈ ప్రత్యేక సేవను పొందాలనుకునే వారు అదనంగా 5 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు పార్సిల్ బుకింగ్, డెలివరీ సమయంలో ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించడం, ఎస్సెమ్మెస్ ద్వారా డెలివరీ సమాచారం తెలుసుకోవడం, రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌లు వంటివి కూడా ప్రారంభించింది.అంతేకాకుండా, 'రిజిస్ట్రేషన్' పేరుతో మరో కొత్త సేవను కూడా తీసుకొచ్చింది. దీనికి 5 రూపాయలు చెల్లించడం ద్వారా, పార్సిల్‌ను తాము సూచించిన వ్యక్తికి, నిర్దేశిత చిరునామాలోనే కచ్చితంగా అందజేసేలా చూసుకోవచ్చు. ఇదిలా ఉండగా, విద్యార్థులకు ఊరటనిచ్చేలా స్పీడ్ పోస్ట్ చార్జీలపై 10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పోస్టల్ శాఖ ప్రకటించింది

# పెద్ద పైరసీని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇండస్ట్రీని పైరసీ భూతం వెంటాడుతూనే ఉంది. రిలీజ్ అయిన ఫస్ట్ డేనే హై క్వాలిటీతో ఆన్ లైన్‌లో మూవీస్ లింక్స్ వచ్చేస్తున్నాయి. తాజాగా తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పైరసీపై ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతి పెద్ద పైరసీ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారు. ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ముఠా సభ్యులు తెలుగు, హిందీ, తమిళం సహా అనేక భాషల సినిమాలను రిలీజ్ అయిన రోజే థియేటర్లలో రికార్డు చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు ఈ పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.22 వేల కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... 'ఈ పైరసీ గ్యాంగ్ చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. ముఠా సభ్యులు చాలా కాలంగా సినిమాలను సీక్రెట్‌గా థియేటర్లలో హిడెన్ కెమెరా ద్వారా రికార్డ్ చేసి వాటిని టెలిగ్రామ్, ప్రోటాన్ మెయిల్ వంటి ప్లాట్ ఫామ్స్‌లో అప్‌లోడ్ చేసే వారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్, పరిసర ప్రాంతాల వారే. వారి నుంచి ల్యాప్‌టాప్స్, హార్డ్ డిస్కులు, ఇంటర్నెట్ డివైస్‌లు, ఇతర సాంకేతిక సామగ్రి స్వాధీనం చేసుకున్నాం.' అని చెప్పారు. గత 18 నెలల్లో ఈ నెట్వర్క్ 40కి పైగా తెలుగు సినిమాలను లీక్ చేసినట్లు చెప్పారు పోలీసులు. 'థియేటర్‌లో రిలీజ్ కాగానే అవి అక్రమ వెబ్ సైట్లలోకి అందుబాటులోకి వచ్చేవి. ఈ ముఠా అంతర్జాతీయ పైరసీ ప్లాట్ ఫాంలతో '1జీఎతిశ్రీఓం' వంటి వెబ్‌సైట్లతో కూడా సంబంధం కలిగి ఉంది. వారి క్రిప్టో వాలెట్ ట్రాన్సాక్షన్స్ ట్రాక్ చేసి లొకేషన్‌ను ట్రేస్ చేశాం.' అని వెల్లడించారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ వీడియో పైరసీ సెల్ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. అలాగే, 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' సినిమా పైరసీపైనా గతంలో పోలీసులకు ఫిర్యాదు అందింది. జులై




3న వనస్థలిపురానికి చెందిన కిరణ్‌ను అరెస్ట్ చేసి విచారించగా.. ఈ పైరసీ ముఠా దుబాయ్, నెదర్లాండ్, మయన్మార్‌లో ఉన్నట్లు గుర్తించారు. అలాగే, ఈటీవీ విన్ కంటెంట్ పైరసీ చేసి అమ్ముకున్న మరో నిందితుడిని సైతం అరెస్ట్ చేశారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను క్రాక్ చేసి... ఏజెంట్లకు రికార్డ్ కెమెరాలు అందజేసి రహస్యంగా ఎలా రికార్డ్ చేయాలో నేర్పిస్తున్నారు. అలాగే, వారికి టికెట్స్ బుక్ చేసి థియేటర్లలోనూ రికార్డు చేయిస్తున్నారు. చొక్కా జేబులు, పాప్ కార్న్ డబ్బా, కోక్ టిన్లలో కెమెరాలు పెట్టి మూవీ షూట్ చేస్తున్నారు. ఏజెంట్లకు కూడా క్రిప్టో కరెన్సీ రూపంలోనే కమిషన్ అందిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠా అరెస్ట్ కావడం సినీ పరిశ్రమకు గుడ్ న్యూస్ అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధి అన్నారు. 'కేవలం 2024లోనే పైరసీ వల్ల రూ.3,700 కోట్లు నష్టపోయాం. ఈ గుంపు సౌత్ ఇండియన్ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపుతూనే ఉంది.' అని చెప్పారు. మూవీ పైరసీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిందితులకు ఏడేళ్ల జైలు, జరిమానా విధిస్తామని అన్నారు.

# బొల్లిగూడెం బస్తీలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవాలు

**హైదరాబాద్ :** ;రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) బోడుప్పల్ మునిసిపాలిటి పరిధి లోని చెంగిచెర్ల నగరంలోని బొల్లిగూడెం బస్తీ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీలో ఛత్రపతి శివాజీ శాఖ ఆధ్వర్యంలో, సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో 22 మంది మహిళలు, బాలికలు మరియు 75 మంది పురుషులు పాల్గొనడం విశేషం. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా మోతీలాల్ (డిప్యూటీ స్థపతి, వైటీడీఏ), ముఖ్య వక్తగా పి. రాము యాదవ్ (ఉప్పల్ భాగ్ ఐటీ మిలన్ ప్రముఖ్) హాజరయ్యారు. అలాగే చెంగిచెర్ల నగర సంఘచాలక్ శ్రీ శివతేజ , లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి ,సూరజ్ నగర్ కాలని చేర్మెన్ డాక్టర్ మహేశుని లక్ష్మయ్య నేత, చంగిచర్ల సంఘ్ చాల్ శివ తేజ, బొల్లిగూడెం బస్తీ ప్రముఖ్ రుకుం కుమార్ కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పి. రాము యాదవ్ మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇది సంప్రదాయ విలువలను కాపాడటమే కాక సమాజంలో ధైర్యం, సంకల్పబలం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. అలాగే సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన ? సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ జాగరణ, పౌర బాధ్యతలు గురించి విశదీకరించారు. సంఘం



ప్రారంభమైనప్పటి నుండి సమాజ పరివర్తన కోసం చేస్తున్న కృషిని గుర్తు చేస్తూ, ఈ 100వ వార్షికోత్సవ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన అన్నారు. సమాజంలో స్థిరమైన మార్పు కోసం ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విజయదశమి ఉత్సవం సంఘం శతాబ్ది ఉత్సవాలలో ఒక మైలురాయిగా నిలిచి, సమాజంలో ఐక్యత, చైతన్యం మరియు సాంస్కృతిక పరిరక్షణకు తోడ్పడుతున్నన్నారు.

## కదం తొక్కిన ఆదివాసులు

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలంలో ఆదివాసీలు కదం తొక్కారు..లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చలో భద్రాచలం పేరిట పిలుపునిచ్చిన ఆదివాసి జేఏసీ సంఘాలు ఆ మేరకు ఈరోజు ధర్మం యుద్ధం పేరిట భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు..ఐతే ఈ సభకు అంచనాలకు మించి ఆదివాసీలు హాజరవడంతో సభా ప్రా?ంగణం కిక్కిరిసిపోయింది..సుమారు 50 వేలకు పైచిలుకు ఆదివాసికి చెంధిన 9 తెగల ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. భద్రాచలం చెరుకున్న ఆదివాసీలు ముందుగా గిరిజన సాంప్రధాయ నృత్యాలతో బ్రిడ్జి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను ప్రారంభించారు..పెద్దయెత్తున ఆదివాసీలు పోలోగొన్న ఈ కార్యక్రమంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు భద్రాద్రి పోలీసులు.. ధర్మ యుద్ధం నిర్వహించిన సభకు హాజరైన ఆదివాసీ సంఘాల నాయకులు మరియు అధివాసి మాజీ ఎమ్మెల్యేలు పోల్గొని వారు మాట్లాడుతు......ప్రస్థుతం ఎస్ టి రిజర్వేషన్లు పొందుతున్న బంజారా, లంబాడా, సుగాలీ వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని...వీరు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి ఇక్కడి అసలైన గిరిజనుల హక్కులను కొల్లగొట్టారని ఆరోపిం చారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఏపీ ప్రాంతం లో ఎస్టీలుగా గుర్తించారని తెలిపారు. కానీ హైదరాబాద్ స్టేట్లో కాదని స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మూడు వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినందున తెలంగాణలోని బంజారా, లంబాడా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. చట్టబద్ధత లేకుండా తమకి రావాల్సిన హక్కులను పొందుతున్న లంబాడి సోదరులు మాపై ఆదిపత్యానికి తెరలేపారని.. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే తమ ఉద్యమం వువ్వెత్తునా కోనసాగుతోంధని,మీకు అంటగాకే కొంతమంది రాజకీయ నాయకులు కుట్రలకి పాల్పడితే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు..

# ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి :** ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు.సోమవారంధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు సుమారు 5 వందల మంది రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని చేస్తున్న అభివృద్ధి కి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు.ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని,పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అర్హతను బట్టి సముచిత స్థానాన్ని కల్పిస్తామని,రాష్ట్ర ముఖ్యమంత్రి నా పైన నమ్మకం ఉంచి నలుగు శాఖల బాధ్యతలు నా పైన ఉంచడమే కాకుండా నల్గొండ జిల్లాకు ఇంచార్జిగా నాకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఒక దళిత నాయకుడిని ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అవకాశం నాకు దక్కిందని,తన గెలుపు కొరకు పార్టీ నాయకులు ఏ విధంగా



కష్టపడ్డారో మీ మీ గ్రామ ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచుల గెలుపు కొరకు అదే విధంగా కార్యకర్తలు కష్టపడాలని కొని యాడారు. ఈ పోలీసు బందోబస్తులు,ఆడంబరాలు శాశ్వతం కాదని కార్యకర్తల ప్రేమ అభిమానాలే శాశ్వతమని,కార్యకర్తలు నాయకులు అందరూ కష్టపడి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు



**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరా భ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులలతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రీవెన్స్ డే : బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

### రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్

### ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన) లో ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పటికిప్పుడు పండుగలు, బతుకమ్మ సంబరాలు వాయిదా వేసుకుని ట్రైనింగ్ కు రావాలని ఎలక్షన్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఏమాత్రం సరికాదని బాలస్వామి విమర్శించారు. వెంటనే ట్రైనింగ్ క్యాంపును మరో రోజుకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ బతుకమ్మ పర్వదినాన అత్యంత ఉల్లాసంగా, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలు ఆడుతూ గౌరమ్మను పూజించే శుభదినము అని గుర్తు చేశారు. ఇలాంటి సందర్భంలో పండగ పవిత్రతను దెబ్బతీసే కుట్ర చేయడం సరికాదని పేర్కొన్నారు.

## అమాయక ప్రజల ప్రాణాలను హరించే రోడ్ షోలు నిలిపివేయాలి

### గ్రేటర్ కాంగ్రెస్ వరంగల్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్

**వరంగల్ :** ఆదివారం తమిళనాడు రాష్ట్రంలో కరూర్ రోడ్ షోలో తొక్కిసులాటలో అమాయక ప్రజలు చిన్న పిల్లలతో సహా 39 మంది మరణించడం పట్ల గ్రేటర్ కాంగ్రెస్ వరంగల్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు,. రాజకీయ పార్టీలకు బహిరంగ సభలు రోడ్డు షోలు, సినీ పరిశ్రమ బహిరంగ షోలు సభలు గానీ రోడ షోలు లు గాని పెట్టకుంట చూడాలని ఆయన కేంద్ర హోం శాఖకు, సుప్రీంకోర్టుకు విగ్నప్తి చేసారు.ఈ రోడ్ షోలు వల్ల ప్రజలకు వచ్చేది ఏమీ లేదు ఇబ్బందులు తప్ప దీనివల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి రాష్ట్ర పార్టీలకు మరియు సినీ పరిశ్రమలకు తక్షణమే రోడ్ షోలు నిలిపివేయాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేసారు.